జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 23-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 490 పేజీలు: 4 వెల : రూ.7


✳ ఓ అధికారి తీరుపై విమర్శలు ✳ కేసులు కట్టకుంటా సెటిల్‌మెంట్‌లకే పరిమితమవుతున్నా ఆరోపణలు ✳ ఢిల్లీ రావు మృతి కేసును ఛేదించని కాశీబుగ్గ పోలీసులు ✳ గ్లాస్‌తో దాడి చేస్తే హత్యాయత్నం కేసు నమోదుపై కూడా సర్వత్రా విమర్శలు ✳ ఓ హత్య కేసులో దాసుడిని తప్పించేశారని గుసగుసలు ✳ పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని విస్మరించిన వైనం

# కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో.. ఏం జరుగుతోంది!



**శ్రీకాకుళం, అక్టోబరు 22 (వార్త):** కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీకి బదిలీ అయిన తర్వాత ఓ అధికారి తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. అంతా తానే అనేలా వ్యవహరిస్తున్నారు. స్టేషన్‌లో సిబ్బందే ఆయన తీరును ఎండగడుతున్నారు. తప్పుడు కేసులు, తప్పుడు సెక్షన్లు నమోదు, సివిల్ కేసులు స్టేషన్లోనే సెటిల్మెంటులు చేయడం వంటి పలు ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. దీనిపై కొందరు బాధితులు సైతం స్టేషన్‌లో జరుగుతున్న తీరుపై మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేశిపురంలో దాసుడు చేతబడి చేశాడనే నెపంతో ఒక వృద్ధుడిని రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తులు అత్యంత దారుణంగా హత్య చేశారు. ఆ కేసులో తొమ్మిది మందిని ముద్దాయిలుగా ఎఫ్ఐఆర్‌లో చూపించారు. వారిలో ఎనిమిది మందిరి అరెస్టు చేశారు. తొమ్మిదో ముద్దాయిగా ఉన్న దాసుడికి ఆర్థికంగా, రాజకీయంగా పలుకుబడి ఉండడంతో అతడిని అరెస్టు చేయలేదు. ఆయనకు కాశీబుగ్గ పోలీసే స్టేషన్‌కు తీసుకువచ్చి యాంటిసిపేటరీ బెయిల్ వేసుకునేందుకు కాశీబుగ్గ పోలీసు అధికారి ఒకరు అనుమతులు ఇవ్వడంతో అందరూ ముక్కున వేలేసుకున్నారు. దీని వెనుక ఓ మంత్రి పీఏ హస్తముందని, బాగా ముడుపులు ముట్టాయని పత్రికల్లోనూ కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. అదే విధంగా ప్రజాసంఘాల నాయకులు సాలిన డిల్లీరావు అనుమానాస్పద మృతి చెంది సుమారు పది నెలలు గడుస్తోంది. నేటికీ ఆ కేసును కాశీబుగ్గ పోలీసులు ఛేదించలేకపోయారు. అదే కేసులో ప్రతిపక్ష నాయకుడు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు రెండు సార్లు కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ వద్ద ఢిల్లీరావు కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా కూడా చేశారు. ఈ సందర్భంగా రెండు నెలలు సమయం ఇవ్వాలని సైతం అప్పటి డీఎస్పీ, సీఐ కోరారు. ఇప్పటికీ ఆ కేసును ఛేదించలేకపోయారు. చిన్నబాడాంలో గత మూడు నెలల క్రితం ఇరువర్గాలు ఘర్షణ పడి చిన్నపాటి దాడులు చేసుకోగా ఈ కేసులో సంబంధం లేని వ్యక్తులతో పాటు ఐదుగురిపై హత్యాహత్నం కేసును కాశీబుగ్గ పోలీసు అధికారి నమోదు చేశారు. వారిని కోర్టుకు పంపించారు. రిమాండ్ రిపోర్టు పరిశీలించిన న్యాయమూర్తి.. గ్లాస్‌తో దాడి చేస్తే హత్యయత్నం కేసు ఎలా నమోదు చేస్తారని సదరు పోలీసు అధికారిని పిలిచి మందలించినట్టు తెలిసింది. సెక్షన్లు మార్చి రిమాండ్ రిపోర్టు పంపాలని ఆదేశించారంటే అది పాలీస్ శాఖకే ఎంతో అవమానం. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో అంతా తానై వ్యవహరిస్తున్న అధికారిపై తీరుపై పోలీసులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తనకు నచ్చిన వ్యక్తులకు ఒకలా.. మిగతా వారిపై మరోలా వ్యవహరిస్తున్నారని బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఆయన తీరుపై కొందరు పోలీసులు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది.

## పోలీసు అమరవీరులను విస్మరించారు

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లలోనూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహిస్తున్నారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో మాత్రం కనీసం పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ ఏడాది అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని కాశీబుగ్గ పోలీసులు విస్మరించడం పట్ల పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ముందు రోజు దీపావళి పండగ కావడంతో కొందరు పోలీసులు బాణసంచా వ్యాపారుల నుంచి డబ్బులు గిల్లుడుకే ప్రాధాన్యత ఇచ్చారే తప్ప పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని విస్మరించారనే ఆరోపణలు జోరుగా వినిపించాయి.

## జిల్లా పోలీస్‌బాస్ దృష్టి పెడితే..

కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో అధికారి తీరుపై జిల్లా పోలీస్ బాస్ దృష్టి పెడితే తప్ప ఈ స్టేషన్ బాగుపడదన్న విమర్శలు అక్కడ పనిచేస్తున్న సిబ్బందే చెబుతున్నారు. ఇక్కడ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానమే లేదని కొందరు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. కొందరి వల్ల ఇక్కడ పనిచేస్తున్న వారిపై మచ్చపడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో ఇక్కడి అధికారి తీరుపై చెప్పి తీరుతామని కొందరు పోలీసులు సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది.

**పలాస నియోజకవర్గంలో మద్యం సిండికేట్‌దారులతో కాశీబుగ్గ పీఎస్ అధికారి ములాఖాత్, నెలవారీ మామూళ్ల వసూళ్లపై 'జాతీయ వార్త'లో త్వరలో మరిన్ని కథనాలు**

# కూటమి ప్రభుత్వ.. పతనం ఖాయం

✳ పేదల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం ✳ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అన్యాయం ✳ వైసీపీ నేతలు ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు ధ్వజం



**మందస, అక్టోబరు 22(వార్త):** పేదల బతుకులతో ఆటలాడుతున్న కూటమి ప్రభుత్వం పతనం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, శ్రీకాకుళం పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ధ్వజమెత్తారు. మందస మండలంలోని హెన్నాళి గ్రామంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా రచ్చబండ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యం ఎంతో ప్రాధాన్యత కలవని, వీటిని కూటమి ప్రభుత్వం నిర్వక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. పేదలకు అందాల్సిన పథకాలు ప్రభుత్వం అందించలేకపోతోందని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని, ఈ విధానాన్ని అడ్డుకుంటామన్నారు. కోటి సంతకాల సేకరణ చేసి, ప్రభుత్వ పనితీరును ఎండగడతామన్నారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమయ్యిందని, రాబోయే రోజులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 28న ప్రభుత్వం పనితీరు, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పలాస-కాశీబుగ్గలో నిరసన, ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కాగా, మందస మండలానికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధర్మాన కృష్ణదాస్, తమ్మినేని సీతారాం, సీదిరి అప్పలరాజు ఘన స్వాగతం లభించింది. పితాతొళిజంక్షన్, ఉమాగిరి గ్రామం, మందస పట్టణాలలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, పార్టీ జిల్లా కార్యదర్శి అగ్గున్న సూర్యారావు, మండల అధ్యక్షుడు దల్లి జానకి రావురెడ్డి, గిన్ని తిరుపతిరెడ్డి, శానాపతి కిషోర్ కుమార్, రాపాక శేషగిరి రావు, చింతాడ గణపతి, బాడ జగన్నా యకులు, సిందిరి జగన్, అనసూయచౌదరి, కంచిబెహరా, సుశీల మల్లికో, సురేష్ పాణిగ్రహి, సేనాపతి దివ్య, గున్న రమణ, పులారి పితాంబరం, సొర్ర ఢిల్లేశ్వరరావు, మడియా రామకృష్ణ, బత్తిని లక్ష్మణ్, అందాల శేషగిరి, గొరకల కేశవరావు, కొర్ల శిరీషా బడగల బల్లయ్య, శిస్టు గోపి, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధికి ప్రణాళికలు



**జి.సిగడాం, అక్టోబరు 22(వార్త):** గ్రామ సభల అమోదంతో 2026-27ఉపాధి హామీ పనులకు సంబంధించి గ్రామాల్లో గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని ఎంపీడీఓ జి.రామకృష్ణ, ఎపీఓ చోళ్ల సత్యనారాయణ తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ గేదేల మల్లిబాబు కోరారు. సీతంపేట గ్రామంలో టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు . 2026 -27 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి, గ్రామసభల ఆమోదంతో వాటికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఆమోదించిన పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ గేదేల పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలనందిస్తాం

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, అక్టోబరు 22 (వార్త):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం మండలంలోగల నిమ్మాడ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్భార్ నిర్వహించి ప్రజల నుంచి వినతలు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి.త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.ప్రజల నుంచి వచ్చిన వినతలు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డీవో కృష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరి, పీఏసీఎస్ అద్యక్షుడు వెలమల విజయలక్ష్మి, దేశం నేతలు వెలమల కామేశ్వరరావు, నంబాళ శ్రీనివాస్, పినకాన అజయ్‌కుమార్, బోయిన సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ సచివాలయం సేవలు బంద్

**-ఆందోళన చెందుతున్న ప్రజలు**



**పలాస, అక్టోబరు22(వార్త):** గాంధీనగర్ సచివాలయం సేవలు నిలిచిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గాంధీనగర్ సచివాలయం సంబంధించి ఇంటర్నెట్ పనిచేయకపోవడంతో పలు సేవలకు అంతరాయం ఏర్పడడంతో ప్రజలు గగ్గోలు చెందుతున్నారు. గాంధీనగర్ సచివాలయంలోని అడ్మిన్ తనకేం పట్టని విధంగా వ్యవహరిస్తారని సచివాలయంకు వచ్చిన ప్రజలు మండిపడుతున్నారు. సచివాలయంలో ఇంటర్నెట్ మరమ్మత్తులకు గురైతే విషయాన్ని పై స్థాయి అధికారులకు తెలియపరచాలి. ఇందు విరుదంగా అడ్మిన్ తన పైనున్న అధికారులకు తెలియపరచకుండా కాలం గడుపుతున్నారని ప్రజలు వాపోతున్నారు. సచివాలయంలో క్యాస్ట్, నేటివిటీ సర్టిఫికెట్ల కోసం ప్రజలు వస్తున్నప్పటికీ తమకేమీ పట్టని చందనముగా వ్యవహరిస్తూ పొంతనలేని సమాధానం చెబుతూ ప్రజలను తప్పుతోవా పట్టిస్తున్నారని పలువురు సచివాలయం కొచ్చిన ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సచివాలయంలో ఇంటర్నెట్ పాడితే సంబంధిత అధికారులకు తెలియపరచి మరమ్మతులు చేయవలసి ఉంటుంది. గాంధీనగర్ సచివాలయంలో సిబ్బంది తమకేమీ పట్టణ చందనముగా వ్యవహరిస్తూ పూలుమార్లు తమ చుట్టే తిప్పుకుంటున్నారని వాపోతున్నారు. సర్టిఫికెట్ల కోసం వచ్చిన ప్రజలకు పొంతనలేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని మండిపడుతున్నారు. విద్యార్థుల మెయిన్స్, అడ్వాన్స్ పరీక్షలు కోసం సర్టిఫికెట్లు ఎంతైనా అవసరం ఉన్నప్పటికీ సచివాలయంలో సిబ్బంది ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీ కమిషనర్ ఇప్పటికైనా దృష్టి సారించి ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల ఇప్పించవలసి ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

# కేంద్రంతో రాష్ట్రం లాలూచీ : ఏఐఎస్ఎఫ్



**ఇచ్ఛాపురం, అక్టోబరు 22(వార్త):** విద్యార్థులను భవిష్యత్తును మరిచి కేంద్రంలోని బిజెపితో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాజీ పడ్డారని ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్ అన్నారు. ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విద్యార్థి సంస్థలపై నిర్వహించిన బస్సుజాత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవాంగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా బుధవారం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రవి ఆధ్వర్యంలో అధ్యక్షతన నిర్వహించిన సభలో విద్యార్థులను ఉద్దేశించి దేవాంగ్ మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు సృష్టించిన విద్యార్థుల సమస్యలపై తమ పోరాటం సాగుతుందన్నారు. రాష్ట్రం లో చాలాచోట్ల కళాశాలలో సరైన బోధన సిబ్బంది లేరని ప్రయోగ సార్లు కూడా లేవన్నారు. విద్యా వ్యవస్థ పటిష్టం చేస్తామని చెప్పుకునే ప్రభుత్వాలు బడ్జెట్లో కేవలం నాలుగు శాతం మాత్రమే కేటాయింపులు చేస్తుండం విచారకరమని తమ బడ్జెట్లో కనీసం 17% విద్యా వ్యవస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి 100 కళాశాలలకు 76 ప్రైవేట్ కళాశాల ఉంటున్నాయని, విద్య ప్రైవేట్ వ్యాపారులకు వరంగా మారిందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జల వల్లరాజు మాట్లాడుతూ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందివ్వట్లేదని పౌష్టికాహార లోపంతో హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వార్డెన్ల పర్యవేక్షణ పర్యవేక్షణ కూడా సరిగ్గా లేదని ప్రాథమిక విద్యలో బోధన మాతృభాష ద్వారా జరిగితే భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందని రాష్ట్రంలో ఇప్పటికీ ఒకే టీచర్ తో కూడిన పాఠశాలలో చాలా ఉన్నాయని మూడేళ్ల డిగ్రీని నాలుగేళ్లు చేసి ఇంటర్న్ షిప్‌తో కాలయాపన చేస్తూ బడా సంస్థలకు ఊడిగం చేయిస్తున్నారని నాలుగేళ్ల డిగ్రీ అడ్డం పెట్టుకుని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి నా సర్ జి మాట్లాడుతూ విద్యార్థులకు కూటం ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 6400 కోట్ల ఫీజు నెంబర్స్ మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణం చెల్లించాలని 17 మెడికల్ కళాశాల ను పి పి పద్ధతిలో నిర్వహించడం ద్వారా ప్రైవేట్ పరం చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదు మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తూ 50% సీట్లు అమ్ముకుందని కోటం ప్రభుత్వం ఏకంగా 17 మెడికల్ కళాశాలను ప్రైవేటుకు దారాలతో చేయడానికి పూనుకుంటుందని అన్నారు విద్యాశాఖ మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో పేదలకు ఉచితంగా సీట్లు తీసుకొస్తామని చెప్పి నేడు మెడికల్ కళాశాలను అమ్ముకుంటున్నారని తద్వారా పేదలకు ఉచిత వైద్యం అందదన్నారు జీవో నెంబర్ 107 108 లను తక్షణ రద్దు చేయాలని మన్యం జిల్లాలో విద్యార్థులు మరణాలకు కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు విశాఖపట్నంకి గూగుల్ తీసుకొస్తామని గొప్ప చెప్పుకోవడం కంటే జాండీస్తో బాధపడి నీటి కాలుష్యం వల్ల విషం పరిస్థితి చేరుకున్న 116 విద్యార్థులను పరామర్శించడం గొప్పదని విద్యాశాఖ మంత్రి గ్రహించాలని అన్నారు ఏయూలో ఆక్సిజన్ సకాలంలో అందగా మణికంఠ అనే విద్యార్థి మృతి చెందిన విషయాన్ని గుర్తుంచుకొని కళాశాలలో యూనివర్సిటీలు సమగ్రంగా అభివృద్ధి పరిచి విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సహాయ కార్యదర్శులు కొలాయి స్వామి, మస్తాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. రవి, ఇతర సభ్యులు సోమేశ్ సాయి లోకనాథం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి ఆర్యలమ్మ లండ వెంకటరావు సిపిఐ జిల్లా సమితి సభ్యులు చాపర వేణుగోపాల్ పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన శివాజీ

**మందస, అక్టోబరు 22(వార్త):** మందస మండలంలో మాజీ మంత్రి, పలాస మాజీ ఎంఎల్ఏ గౌతు శ్యామసుందర శివాజీ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. రట్టి గ్రామంలో తలగాన తెజేశ్వరరావు, జగన్నాదపురం గ్రామంలో బురద పద్మనాభం, గోపాలపురంలో టెంక శ్రీధర్, మందస పట్టణంలో శిస్టు సింహాచలం కుటుంబాలను పరామర్శించి, సంతాపం తెలిపారు. శివాజీతో పాటు టీడీపీ నాయకులు బావన దుర్యోధన, రట్టి లింగ రాజు, లబ్బ రుద్రయ్య, తమిరియా భాస్కరరావు, సాలిన మాధవరావు, బమ్మిడి కర్రయ్య, ముడిమించి నవీన్‌కుమార్ యాదవ్, తలగాన రాజశేఖర్, మండల లచ్చయ్య, మంగళపాత్రో, గుంట నారాయణరావు, గార కృష్ణారావు, అందాల నారాయణ, బేసి ఈశ్వరరావు, రట్టి హేమరాజు పాల్గొన్నారు.

## హరిపురంలో రేపు క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

**మందస, అక్టోబరు 22(వార్త):** గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ అధినేత కొర్ల కన్నారావు, మిత్ర బృందం, లయన్స్ క్లబ్ కోస్టల్(హరిపురం) ఆధ్వర్యంలో ఈ నెల 24న క్యాన్సర్ వ్యాధుల నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా శిబిరాన్ని ప్రారంభిస్తారని కొర్ల కన్నారావు చెప్పారు. మందస మండలంలోని హరిపురం మెయిన్ రోడ్(రట్టి రోడ్ జంక్షన్) జీ మార్ట్ ఎదురుగా ఈ నెల 24(శుక్రవారం) ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జెమ్స్ హాస్పిటల్ సూపర్ స్పెషాలటీ వైద్య బృందం సౌజన్యంతో కేన్సర్ వ్యాధుల నిర్ధారణ ఉచిత వైద్య శిభిరం(ఫ్రీ కేన్సర్ స్క్రీనింగ్ క్యాంప్), గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం(ఫ్రీ కార్డియాలాజీ స్క్రీనింగ్ క్యాంప్), కిడ్నీ వ్యాధుల ఉచిత వైద్య శిబిరం(ఫ్రీ నెఫ్రాలజీ స్క్రీనింగ్ క్యాంప్) నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో అన్ని రకాల రక్త పరీక్షలు, స్కానింగ్స్, ఎక్సరేలు ఉచితంగా చేయబడటాయని. టూడీ ఏకో స్కాన్, మేమోగ్రాఫీ స్కాన్ ఉచితంగా చేయబడతాయని, చక్కని అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని వారు కోరారు.

## 30లోగా ఈ పంట నమోదు చేసుకోవాలి



**కోటబొమ్మాళి, అక్టోబరు 22 (వార్త):** పెద్దబమ్మిడి గ్రామ సచివాలయ పరిధిలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరిగిందని టెక్కలి వ్యవసాయ సంక్షేమ సంచాలకులు కే. జగన్మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 91,847 ఎకరాల్లో ఈ పంట నమోదు లక్ష్యంగా ఉండగా, ఇప్పటివరకు 83,315 ఎకరాల నమోదు పూర్తయిందన్నారు. మిగిలిన 8,532 ఎకరాల ఈ పంట నమోదు కూడా ఈ నెల 30వ తేదీ లోపల రైతు సోద రులు తమ వన్‌బి, ఆధార్ కార్డులను రైతు సేవా కేంద్రాల్లో అందించి, గ్రామ వ్యవసాయ సంచాలకుల ద్వారా నమోదు పూర్తి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సువ్వారి గోవింద రావు, విఏఏ ఎమ్. మాధవి పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

**సోంపేట, అక్టోబరు22(వార్త):** సోంపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లోవరాజు బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాలల విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పై అవగాహన కల్పించారు. పోలీసుల బాధ్యతలు విధులను గూర్చి వివరించారు. నేరాలకు పాల్పడిన వారిని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి న్యాయస్థానానికి అప్పగించడం జరుగుతుందని విద్యార్థులకు వివరించారు. పోలీస్ స్టేషన్లో గల ఆయుధాలు మొదలైన వాటిని గూర్చి వివరించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పోలీసు పని తీరుపై విద్యార్థులకు అవగాహన

**మందస, అక్టోబరు 22(వార్త):** ప్రజల కోసం పోలీసుల ఎలా సేవలు అందిస్తున్నారో మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. పోలీసు అమరవీరుల స్మారకోత్స వాలలో భాగంగా మందస పోలీసు స్టేసన్లో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పోలీసుల పాత్ర కీలకమైనదన్నారు. పోలీసు వ్యవస్థ పని తీరు గురించి వివరించారు. స్టేషన్‌లో గల పరికరాలు ఏ విధంగా వినియోగిస్తారో తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది, సూర్యోదయ, వివేకానంద విద్యానికేతన్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**పలాస, అక్టోబరు22(వార్త):** ప్రజాసమస్యలను తొందరగా పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను పూర్తిగా పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆమె ఆదేశించారు. సంబంధిత అధికారులు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి పరిష్కారం చేయాలని ఆదేశించారు.

## వివేక్‌కు ఎంపీపీ పరామర్శ



**సోంపేట/ కంచిలి, అక్టోబరు22(వార్త):** కంచిలి మండలం జలంత్రకోట గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత వివేక్ తల్లి కిరోమణి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని బుధవారం కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి తో పాటు పలువురు వైసీపీ నాయకులు పరామర్శించారు. ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వజ్జ మృత్యుంజయం, కొనపల సురేష్, ప్రకాష్ చంద్ర పండ, మద్దు వెంకటరావు, అభి యాదవ్, శ్రీకాంత్ గౌడ్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జలుమూరు ప్రధాన రహదారిపై నిలిచిన నీరు!



**జలుమూరు, అక్టోబరు22(వార్త):** జలుమూరులో కురిసిన వర్షాలకు ప్రధాన రహదారిపై ఉన్న గోతులలో నీరు నిలవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు. హిరమండలం - శ్రీముఖలింగం ప్రధాన రహదారి కావడంతో నిరంతరం వాహనాలు తిరుగుతుంటాయన్నారు. గోతులు పడడంతో రవాణాకు అసౌకర్యం కలుగుతుందన్నారు. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## సారవకోటలో నేడు మండల స్థాయి క్రీడా పోటీలు

**సారవకోట, అక్టోబరు22(వార్త):** సారవకోట గ్రామంలో ఈ నెల 23వ తేదీన మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మేర యువ భారత్ ఆధ్వర్యంలో జరగబోయే ఈ క్రీడా పోటీలు సారవకోట జడ్పీహెచ్ పాఠశాల మైదానంలో నిర్వహించబడనున్నాయి. 15 నుంచి 29 సంవత్సరాల వయసు గల యువతీ, యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కో-కో, 100 మీటర్ల పరుగు పందెం వంటి విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి. పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లను క్రింది ఫోన్ నంబర్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు సూచించారు ం రాము (79935 26599), సతీష్ కుమార్ (o91 72879 39946). మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేసి పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# ఉద్యమాల సూరీడు అస్తమయం

**-నీటి కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన అప్పారావు**



**పలాస, అక్టోబరు22(వార్త):** బొడ్డపాడు గ్రామం నీటి కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసిన అప్పారావు ఉద్యమాల సూర్యుడు మృతి చెందడం గ్రామానికి తీరనిలోటు అని బొడ్డపాడు గ్రామస్తులు బుధవారం కన్నీటి పర్యంతమయ్యారు ఉద్యమాల సూరిడా ఉద్దాన ప్రాంతానికి మంచి నీరు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమం లేవనెత్తిన వీరుడా, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొరకు ఉప్పెంగిన నిరాహార దీక్ష చేపట్టిన నిరాడా%శీ%బురడా, నీ నిలువెత్తు రూపం ఆనాడు కామ్రేడ్ తామాడ గణపతి నేత్రుత్వంలో ఏర్పడిన "తెగింపు" సంఘంలో ఒక ముఖ్య భాగస్వామ్యం అయ్యి ఆనాటి బొడ్డపాడు యువజన సంఘానికి తామాడ గణపతికి కుడి నువ్వైతే ఎడమ బచ్చల సూర్యనారాయణ అయ్యి ఆనాడు ఆయనకు చేదోడి వాదోడిగా ఉంటే నిన్న మొన్నటి వరకు వారసుడు కామ్రేడ్ తామాడ త్రిలోచనరావును ముందు పెట్టి నడిపించిన తీరు అద్భుతం. బొడ్డపాడు గ్రామ అభివృద్ధికి మీరు చేసిన త్యాగం అమోఘం. కామ్రేడ్ బొడ్డు అప్పారావు కామ్రేడ్ బచ్చల సూర్యనారాయణ ఇరువురూ ఒకే దశాబ్దిలో జన్మించారు. అది 1920వ దశాబ్ద%శీ% ఈయన 1922లో జన్మించి బుధవారం తుది శ్వాస విడిచారు. సుమారు 103 స%శీ%వత్సరాల చరిత్రకు ముగింపు పలికారు. కొసమెరుపు ఏంటంటే ఇద్దరు మంచి స్నేహితులు అదేవిధంగా వీరి మరణాలు కూడా మూడు రోజుల వ్యవధిలో ముగిసింది. కలిసి మెలిసి బ్రతికారు కలసి వెళ్లిపోయారు. వీరు గ్రామం కోసం భిన్నత్త్వంలో ఏకత్వం దోరణి ఉండేది. ఎన్ని రోజులు బ్రతికాము అన్నది కాదు వీరు కున్న చరిత్ర మనకు ఉందా లేదా చూసుకోవాలి. వీళ్ళ పేర్లు "చరిత్ర పుటల్లో బొడ్డపాడు " పుస్తకంలో ఉండచ్చు లేదా లేకపోవచ్చు కానీ బొడ్డపాడు ప్రజల హృదయాలలో సజీవంగా చిరస్థాయిగా నిలిచి ఉంటారు. కామ్రేడ్ బొడ్డు అప్పారావు మన నుండి భౌతికంగా దూరమయ్యారు. కానీ ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమములు ఎన్నటికీ దూరం కావని, అదేవిదంగా కుమారుడు గౌరవ బొడ్డు చంద్రమౌళిని ఒక ఆదర్శంగా పెంచి ఆయనను కూడా సమాజ సేవకుడుగా తీర్చి దిద్దడంలో డిగ్నిటీ పొందారు. మరణించిన కామ్రేడ్ బొడ్డు అప్పారావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన మరణానికి నా ప్రగాఢ నివాళు లు అర్పిస్తు, మా జైభీమ్ యువజన సంఘం తరుపున కుటుంబ సభ్యులకు నా మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆత్మనిర్భర భారత్ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**పలాస, అక్టోబరు22(వార్త):** ఆత్మనిర్భర భారత్ సాధన దిశగా ప్రతిఒక్కరూ పాటుపడాలని నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి హేమారావు అన్నారు. బుధవారం విద్యార్థుల కోసం టిసిఎస్ ( టాటా కన్సల్టేన్సీ సర్వీసెస్ ) కంపెనీ వాళ్లు టాటా బిల్డింగ్ ఇండియా పాఠశాల స్థాయి వ్యాసరచన పోటీల్లో భాగంగా "స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు" అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించారు. దీనిలో గెలుపొందిన వారికి జూనియర్ (6,7, 8 తరగతులకు ) సీనియర్ (9,10 తరగతులకు ) విభాగాలలో వేర్వేరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన వారికి మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ బి. లక్ష్మిపతి, టిసీఎస్ సభ్యులు భుజంగరావు, రవి ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యాయ సిబ్బంది కే. రమణ, టి. యర్రన్న, పి. సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, ఎల్.శ్రీదేవి, ఎన్. మంగరాజు, జి. నిర్మల, జి. యామిని, సీ.హెచ్. ఉమారావు, వై. కాళిదాసు, ఎం.అప్పల రామయ్య, ఆర్. ఇంద్రసేనరావు, ఎన్. గౌరీ నాయుడు, బి. చంద్రశేఖర్, జే. నారాయణ, జి. విశ్వనాధం, డి. సుజాత, బి. నాంచారమ్మ, పి. చిన్నారావు, బి. సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రజల్లో తిరుగుబాటు జ్వాలలు చెలరేగుతున్నాయి'

**జలుమూరు, అక్టోబరు22(వార్త):** యలమంచిలి గ్రామంలోని యలమంచిలి-అక్కురాడ క్లస్టర్ పరిధి, అల్లాడపేటలో అల్లాడ-అల్లాడపేట-సైరిగాం క్లస్టర్ పరిధిలో జరిగిన "రచ్చబండ (కార్యకర్తలతో కృష్ణచైతన్య)" కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో రేషన్ బండీల ద్వారా ఇంటింటికి సరుకులు పంపిణీ చేసే వ్యవస్థను నిలిపివేసి, దాని బదులు ఇంటింటికీ మద్యం సరఫరా చేస్తోందని ఆయన విమర్శించారు. ప్రతి గ్రామంలో బెల్ట్‌షాపులు నడిపిస్తూ, అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమైన వైద్యసదుపాయాలను నిర్లక్ష్యం చేసిన కూటమి ప్రభుత్వంపై, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని, దాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జిల్లా నాయకులు బగ్గు రామకృష్ణ, మెజ్జాడ శ్యామలరావు, మండల అధ్యక్షులు కనుసు సీతారాం, నియోజకవర్గ, మహిళా, యువత, రైతు, విద్యార్థి, వాణిజ్య, సోషల్ మీడియా విభాగాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## నరసన్నపేటలో అందని పశు వైద్య సేవలు..

**-ఆందోళనలో పాడి రైతులు**

**నరసన్నపేట, అక్టోబరు22(వార్త):** నరసన్నపేట మండల కేంద్రంలోని దేశవానిపేట పశు వైద్య కేంద్రంలో సరైన సేవలు అందక పశువులు మృతి చెందుతున్నాయని పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక వైద్య కేంద్రానికి చేరుకున్న రైతులు, గత మూడు సంవత్సరాలుగా సేవలు అందక ఇబ్బందులు పడుతున్నామని ఏది ప్రసాద్ వర్మ వద్ద తమ గోడును వెళ్ళబుచ్చుకున్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఏడి హామీ ఇచ్చారు.



# తేలని 'చాపరాయి కాలనీ' భూసమస్య

**-పాత రికార్డులతో సర్వే చేయాలంటున్న గిరిజనులు**

**-పత్రాలను చూపిన కరగాన సుదర్శన్**

**-ఇరువర్గాల వాదనలు విన్న అధికారులు**

**-ఒకానొక దశలో ఉద్రిక్త వాతావరణం**

*మందస, అక్టోబరు 22(వార్త):* 'చాపరాయికాలనీ' భూసమస్య మళ్ళీ మొదటికి వచ్చింది. మూడోసారి దర్యాప్తు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. మందస మండలంలోని కొండలోగాం పంచాయతీ కొండలోగాం రెవిన్యూ పరిధిలోని చాపరాయికాలనీలో డి.పట్టా, జిరాయతీ భూములు తమ స్వాధీనంలో ఉన్నాయని జయరాజు, మాధవరావు, కూర్మారావు చెబుతున్నారు. ఈ భూములు సర్వే విషయంలో రెండుసార్లు రెవెన్యూ అధికారులు ఈ స్థలం వద్దకు వచ్చారని, పాత రికార్డులు ఆధారంగా ఈ భూములు సర్వే చేయాలని, కొత్త రికార్డులు ఆధారంగా ఈ భూములు సర్వే చేయకూడదని వారు రెవెన్యూ శాఖ ముందు విన్నవించారు. కాగా, జిరాయితీ భూమిని కొనుగోలు చేశామని సుదర్శన్ చెబుతున్నారు. ఈ



సమస్య పీజీఆర్సెస్ కు చేరడంతో అధికారులు ఇరువర్గాలకు నోటీసులు ఇచ్చారు. రెవెన్యూశాఖాధికారులు పోలీసు సహాయంతో ఆ భూములు సర్వే కోసం వెళ్లారు. అప్పటికే నోటీసులు తీసుకున్న ఇరువర్గాలు భూములు సర్వే వద్దకు చేరుకున్నారు. సర్వే కొచ్చిన రెవెన్యూ అధికారులతో గిరిజనులు గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ కొత్త రేకార్డులతో సర్వే చేస్తే గాని గిరిజనులకు న్యాయం జరగదని పేర్కొన్నారు. ఈ భూములకు సంబంధించి తమకు హక్కు ఉందని అందుకు ఆధారాలు ఉన్నాయని సుదర్శన్ తో పాటు ఆయన అనుచరులు రెవిన్యూ అధికారుల ముందు వివరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్యన వాగ్వివాదం చోటు చేసుకుంది. ఘర్షణలు జరగకుండా మందస ఎస్.ఐ. కె.కృష్ణప్రసాద్ సమన్వయంతో వ్యవహరించి తగిన చర్యలు తీసుకున్నారు. వర్గాలకు సర్ది చెప్పారు. అక్కడికి వచ్చిన ప్రజా సంఘాల నాయకులు వాదనలు, ఆధారాలను పరిశీలించిన తర్వాత ఈ సమస్య పరిష్కారానికి కొంత సమయం ఇవ్వాలని రెవిన్యూ అధికారులను కోరారు. అందుకు రెవిన్యూ అధికారులు తాత్కాలిక వ్యవధి ఇస్తున్నామని రేపటిలోగా సమస్య పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతుకూలీ సంఘం నేత కోనేరు రమేష్, సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ నేతలు తామాడ సన్యాసిరావు, మద్దెల రామారావు, గిరిజన శక్తి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సవర నరసింహులు, పలు గిరిజన సంఘాల నాయకులు, గిరిజన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బాలీ జాతరకు సమగ్ర ఏర్పాట్లు

**-అధికారులకు ఆర్డీవో ప్రత్యూష ఆదేశాలు**

**-సన్నాహాలపై తహసీల్దార్ కార్యాలయంలో సమన్వయ సమావేశం**

**జలుమూరు, అక్టోబరు22(వార్త):** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో వైభవంగా జరగనున్న ప్రాచీన సంప్రదాయ బాలీ జాతర నవంబర్ 5వ తేదీ బుధవారం కార్తీక పౌర్ణమి నాడు ప్రారంభమై నవంబర్ 9వ తేదీ ఆదివారం వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, శ్రీకాకుళం ఆర్డీవో ప్రత్యూష గారి ఆధ్వర్యంలో జలుమూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. జాతర సందర్భంగా శాంతిభద్రతలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో చిన్నమ్ముడు, ఎమ్మార్వో జెని రామారావు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులను సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎం.ఆర్.ఓ జె.రామారావు, డిప్యూటీ ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, శ్రీముఖలింగేశ్వర దేవస్థాన అర్చక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మరియు యుఎన్ఎసి నేషనల్ అంబాసిడర్ అయినా నాయుడుగారి. రాజశేఖర్ శ్రీముఖలింగం, మాజీ ఉపసర్పంచ్ మరియు సంఘ సేవకుడు అయినా గుంట. కర్ణవీరుడు, పంచాయతీ సెక్రటరీ గోవిందరావు, విఆర్ఓ శ్రీనువాసురావు, తదితరులు పాల్గొన్నారు.





## ఓపెన్ హౌస్‌లో విద్యార్థులకు అవగాహన

**నరసన్నపేట, అక్టోబరు22(వార్త):** పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నరసన్నపేట పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 21-31 వరకు నిర్వహిస్తున్న పోలీస్ అమరవీరుల గౌరవార్థం పోలీస్ సేవలపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులకు పోలీస్ చట్టాలు, ఫోక్సో చట్టం, ఫిర్యాదులు స్వీకరణ, వైర్లెస్ సెట్ నిర్వహణ కంప్యూటర్ పరిజ్ఞానంపై పోలీసులు అవగాహన కల్పించారు.

## బీచ్ ప్రమాదాలపై అప్రమత్తం

**-మెరైన్ సీఐ రమేష్**



**సోంపేట, అక్టోబరు 22(వార్త):** కార్తీక మాసం సందర్భంగా సోంపేట కవిటి మందస మండలాల పరిధిలో తరచూ బీచ్ లకు వచ్చే సందర్శకులు క్రమశిక్షణతో మెలగాలని బారువ మెరైన్ సీఐ వి రమేష్ సూచించారు. ఆయన బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. శాఖా పరంగా బీచ్లలో సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే మెగా ఫోన్ల ద్వారా హెచ్చరికలు కూడా చేస్తామని అన్నారు. ముఖ్యంగా సముద్రంలోకి వెళ్లి అజాగ్రత్తగా సెల్ఫీలు కోసం ప్రయత్నించడం, మద్యం సేవించి సముద్ర స్నానాలు చేయడం ఎంత మాత్రం తగదని అన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## నరసన్నపేటలో రేపటి నుంచి ఆధార్ సేవలు



**నరసన్నపేట, అక్టోబరు22(వార్త):** నరసన్నపేట ఎంఈఓ కార్యాలయంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు నేటి నుంచి మండలంలో ఐదు కేంద్రాల్లో ఆధార్ సేవలు కొనసాగుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్లాం, గవర్నమెంట్ జూనియర్ కళాశాల నరసన్నపేట, నారాయణ స్కూల్, సెయింట్ క్లారిటీ హై స్కూల్, శ్రీ జ్ఞాన జ్యోతి హై స్కూల్లలో ఆధార్ సేవలు అక్టోబర్ 30వ తేదీ వరకు జరుగుతాయన్నారు. సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## గోరువాని చెరువు అభివృద్ధికి చర్యలు

**నరసన్నపేట, అక్టోబరు 22(వార్త):** నరసన్నపేటలోని సంతతోట సమీపంలో ఉన్న గోరువాని చెరువును ఈ రోజు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. చెరువు ప్రస్తుత పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించిన నాయకులు, దీని అభివృద్ధి అవసరాన్ని గుర్తించి, గౌరవ శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి పూర్తి స్థాయిలో అభివృద్ధి చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బగ్గు అర్చన మాట్లాడుతూ ు చెరువు పునరుద్ధరణతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పౌరులంతా బాధ్యతగా వ్యవహరించాలని, చెరువు సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, మాజీ సర్పంచ్లు గొద్దు చిట్టిబాబు, ఊన్న రాజశ్రీ, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు రామారావు, నేతింటి విశ్వేశ్వరావు, బోయిన సతీష్, చలపాక మల్లి, బోయిన నరసింహమూర్తి, బగ్గు రవి, మొయ్యి హరి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546